**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,

తేది : **23 మార్చి, 2021.**

శ్రీయుత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గారికి,
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం,
వెలగపూడి.

ఈ రోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.మధు రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాము – జె.ప్రభాకర్

అయ్యా!

విషయం : ఉపాధి హామీ కూలీలకు అక్షయ కమ్యూనికేషన్స్ వారు ఇస్తున్న ఐ.డి.కార్డులను తక్షణం నిలిపివేయాలి.

కర్నూలు తదితర కొన్ని జిల్లాలలో అక్షయ కమ్యూనికేషన్స్ సి.ఈ.వో. పేరిట ఫోటో గుర్తింపు కార్డుల కోసమని ప్రతి ఉపాధి హామీ కూలీ నుండి రు.40/- చొప్పున వసూలు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. దీనికి ఎలాంటి చట్టబద్ధత లేదు. అనధికారికంగా ఈ సంస్థ చేస్తున్న నిలువు దోపిడీని తక్షణం నిలుపుదల చేయాలని కోరుతున్నాను. విచారణ జరిపి దీనికి బాధ్యులైనవారిపై చర్యలు తీసుకోవాలి.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించిన 15 రకాల గుర్తింపు కార్డుల జాబితాలో జాబు కార్డు కూడా ఒకటి. ఆ కార్డు ఉండగా మరో కార్డు అవసరం ఉండదు. పైగా ఇప్పటికే ఆధార్, ఓటరు కార్డు వంటివి అనేకం ఉన్నాయి. ఈ స్థితిలో మరొక కార్డు ఇస్తున్నామని చెప్పి మోసం చేసి డబ్బు వసూలు చేయడం అక్రమమే కాకుండా చట్టవిరుద్ధం కూడా. దీనిపై తక్షణమే చర్యలు తీసుకోగలరని ఆశిస్తున్నాను.

ఇందు వెంట సదరు కంపెనీ ప్రచారంలో పెట్టిన పత్రాన్ని జత చేస్తున్నాము.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి